**PROCEEDINGS OF THE ENVIRONMENTAL PUBLIC HEARING FOR THE PROPOSAL TO STABALISE THE EXISTING COMMAND AREAS OF J. CHOKKARAO DEVADULA LIFT IRRIGATION SCHEME (2,51,310 HA) AND SRIRAM SAGAR PROJECT STAGE – I AND II (3,04,000 HA) AND PROVDING DRINKING WATER SUPPLY TO THE ENROUTE VILLAGES BY P.V. NARASIMHARAO KANTHANAPALLY SUJALA SRAVANTHI PROJECT IN JAYASHANKAR BHUPALPALLY DISTRICT CONDUCTED ON 27.09.2018 AT 10.30 AM IN THE PREMISES OF ZILLA PARISHAD HIGH SCHOOL, ETURNAGARAM MANDAL, JAYASHANKAR BHUPALPALLY DISTRICT.**

The following panel members present:

| Sl.No | Name of the Panel Member | Designation |
|---|---|---|
| 1. | Sri Dr. V. Venkateswarlu, IAS<br>Collector and Magistrate<br>Jayashankar Bhupalpally District | Chairman of the Public Hearing |
| 2. | Sri G. Hanumantha Reddy,<br>Environmental Engineer<br>Telangana State Pollution Control Board, Regional Office, Warangal. | Member of the Public Hearing |

The following representatives of the project authority were present:

| Sl.No | Name & Designation |
|---|---|
| 1. | Sri B. Nagendra Rao,<br>Engineer-in-Chief and Chief Engineer (A/c),<br>Kanthanpally Project, Irrigation & CAD Department,<br>K.C Colony, Chintagattu, Warangal. |
| 2. | Sri A. Venkateshwar Rao,<br>Superintending Engineer, Irrigation & CAD Department,<br>SRSP Stage-II Circle, K.C Colony, Chintagattu, Warangal. |
| 3. | Sri V. Jagadeesh, Executive Engineer,<br>Kanthanapally Project Division,<br>Irrigation & CAD Department, Akkulavari Ghanpuram Village,<br>Eturnagaram Mandal, Jayashankar Bhupalpally District. |

**Environmental Engineer, TSPCB, Regional Office, Warangal:** At the outset, the Environmental Engineer, TSPCB, RO, Warangal, while welcoming the District Collector of Jayashankar Bhupalpally District, public representatives, farmers and public, explained about the EIA Notification, vide Notification No. S.O. 1533 dt: 14.09.2006 issued by the Ministry of Environment, Forests and Climate Change, Government of India. The Environmental Public Hearing is made mandatory for certain category of projects to obtain prior Environmental Clearance. He stated that, P.V. Narasimharao Kanthanapally Sujala Sravanthi Project is proposed for stabilization of existing command areas of J. Chokkarao Devadula Lift Irrigation Scheme and Sriram Sagar Project Stage-I and II and also providing Drinking Water Supply to the enroute villages by proposing the Project in Jayashankar Bhupalpally District which is categorised as Irrigation Project as per EIA Notification, 2006.

The P.V. Narasimharao Kanthanapally Sujala Sravanthi Project obtained ToR (Terms of Reference) from the Ministry of Environment, Forests and Climate Change, Government

of India, New Delhi vide order dt: 03.04.2017 and submitted the Draft EIA Report to the Pollution Control Board and requested to conduct Public Hearing.

Accordingly, a press notification was published in Telugu and English Daily News Papers on 27.08.2018 i.e., Andhra Jyothi Daily News Paper and The Hindu English Daily News Papers.

The said Notification has invited from the public and others for their suggestions, concerns, comments and objections, if any on the proposed project. He added that, the copies of Draft Environmental Impact Assessment / Environmental Management Plan (EIA/EMP) and the Executive Summary in Telugu and English were made available to the people as mentioned in the press notification.

He further informed that, the hearing is intended only to record the views, opinions, objections and suggestions of the participants and same will be conducted in transparent manner and the proceedings will be video recorded. The minutes of the hearing along with the representations will be forwarded to the Ministry of Environment, Forests and Climate Change, Government of India, New Delhi for further course of action. He informed that, no representations were received by the TSPCB, Regional Office, Warangal.

He then requested the Hon'ble District Collector, Jayashankar Bhupalpally District to Chair the meeting to conduct the Public Hearing.

**The Collector and District Magistrate, Jayashankar Bhupalpally District:** Instructed the project authorities, Irrigation & CAD Dept., and Environmental Consultants (M/s Environmental Health and Safety Consultants Pvt. Ltd, Bangalore) to explain the environmental aspects of the proposed P.V. Narasimharao Kanthanapally Sujala Sravanthi Project so that people would be able to offer their views on the proposed project.

**Ms. Navya, representative** of M/s Environmental Health and Safety Consultants Pvt. Ltd, Bangalore has explained the environmental impacts and on their study and the details are as follows;

- The P.V. Narasimharao Kanthanapally Sujala Sravanthi Project involves construction of 1,132 m long barrage near Thupakulagudem village across River Godavari located 3 Km downstream of existing lift point of J. Chokka Rao Devadula Lift Irrigation Scheme (JCRDLIS).
- The proposed project stabilizes and provides irrigation facilities to existing 5,55,310 ha of existing command area belonging to J. Chokka Rao Devadula LIS (2,51,310 ha) and Sri Ram Sagar Project (SRSP) - Stage I & II (3,04,000 ha).
- 50 TMC of water will be utilized for stabilizing the existing command area and for drinking water purpose for enroute villages.

- The command area is already benefitted by the existing irrigation facilities for the Kharif and bi-seasonal crops and the proposed scheme stabilises existing irrigation facilities in Rabi season.
- The construction of proposed barrage across Godavari River does not involve any diversion of forest land.
- The proposed project involves submergence of 658.96 ha of river bed area at an FRL of 77 m and do not involve any submergence of villages.
- The proposed project requires 94.27 ha of private land for implementation.
- She informed that, the EIA studies had been conducted by the organization.
- The study was carried out as per the provisions of the EIA Notification, 2006 and its amendments and they have covered three seasons i.e. July, 2017 to March, 2018.
- They conducted environmental baseline study on air, water, noise, soil, land use, ecology and biodiversity, socio-economics, hydrology, geology, impact assessment study and environmental management study in the existing command area and 10 Km radius around proposed barrage. The ambient air quality monitoring had been conducted for the parameters $PM_{10}$, $PM_{2.5}$, $SO_2$ and $NO_2$. Also, conducted water quality sampling and analysis in the project area.
- The environmental baseline data for ambient air quality was observed to be within the NAAQ standards-2009 and ambient noise levels in the project area were observed to be within the CPCB standards.
- Ground Water Quality analysis conforms to IS 10500: 2012 Drinking Water Quality Standards.
- Environmental Impact Assessment was carried out using Global Environmental Flow Calculator model, Noise model, Universal Soil Loss Equation, Air Quality model and quantified the impacts by using Leopold Matrix Method for construction and operation phase of the project.
- In construction phase, water sprinkling measures will be proposed for dust control, reuse of muck through muck disposal plan, solid waste management and sewage treatment at the labour camps through Septic tank and Soak pits.
- DG sets will be provided with acoustic enclosures and silencers to vehicles to avoid noise nuisance.
- In Environmental Management Plan, Muck Disposal Plan, Sanitation and Solid Waste Management Plan, Catchment Area Treatment Plan, Biodiversity Management Plan, Fisheries Conservation and Management Plan, Green Belt Development Plan, Environmental Monitoring Programme, Public Health Delivery Plan, during construction and operation phase, etc will be implemented.

**The Collector and District Magistrate, Jayashankar Bhupalpally District:** has requested the public representatives, farmers and public to express their views:

1. **Sri B. Mallaiah, Superintending Engineer (Retd.), Hanumakonda** has expressed the following;

- He welcomed the project and suggested to increase the water sprinkling frequency to reduce fugitive dust emissions.
- While construction of embankment, water sprinkling shall be carried out to reduce the dust emissions.
- Speed Limit restrictions to be maintained in the construction area and over taking of vehicle should be avoided in the interest of villagers safety and traffic management.
- He suggested implementing the CAT Plan, CAD Plan, Plantation, Sanitation arrangements for the labourers.
- He suggested that this project is very much necessary as SRSP project storage capacity has been reducing and hence couldn't supply the water to the complete ayacut as planned earlier. Hence, by implementing this project, judicious use of water allocated for the state shall be ensured in the command area.

2. **Sri Ponnala Ramaiah, Chief Engineer (Retd.), Warangal** has expressed the following;

- He welcomed the project in view of non-submergence of villages and no forest land involved in the project.
- All the mitigation measures and environmental management plan stated in the EIA/EMP report shall be implemented in right spirit.

3. **Sri K. Prakashchary, Executive Engineer (Retd.) and Researcher on Irrigation, Warangal** has expressed the following;

- He welcomed the project in view of good project design which does not involve any submergence of villages, no rehabilitation and resettlement and no forest land requirement for the project.
- He also stated that due to the gated arrangements for the barrage, there are no chances of siltation.
- He stated that, SRSP project storage capacity has reduced due to siltation and hence this project is technically feasible to cater the existing command area irrigation needs.
- The Godavari basin has variation in rainfall pattern and hence this project is necessary and beneficial to cater the irrigation and drinking water needs.

4. **Sri B. Yalla Reddy, Chief Engineer (Retd.), Hanumakonda** has expressed the following;

- He welcomed the project in view of no forest land involved in the project.
- All the mitigation measures and environmental management plan stated in the EIA/EMP report shall be implemented in right spirit.

5. **Sri Dhavaleshwara Rao, Executive Engineer (Retd.), Warangal** has expressed the following;

- He welcomed the project and he suggested looking into the issues of Fish Migration, increase in Carbon dioxide, sedimentation and soil erosion.
- He suggested mitigation of water logging issues in the upstream area.
- He stated that this project is harmless to environment and with the implementation of this project, flora and fauna will be benefited by large due to water availability.

6. **Sri G. Dhamodar Reddy, Superintending Engineer (Retd.), Warangal** has expressed the following;

- He welcomed the project and he stated that this project does not pose any impacts and further it enhances the positive benefits to the region in terms of water availability.

7. **Sri Nagaraju, Thupakulagudem (V)** has expressed the following;

- Other villages might have benefitted from the project but not their village. Earlier officers promised us with jobs and double bed room houses but nothing happened till now.
- He stated that some of them had received compensation whereas few people had not received any compensation and requested to settle the compensation issues at the earliest.

8. **Sri S. Chandramouli, Chief Engineer (Retd.), Warangal** has expressed the following;

- He stated that, this project has larger positive benefits to the environment and to the farmers.
- He stated that, Godavari river water shall be utilised for the benefit of local people.
- He stated that, by stabilizing the command area of the project, socio-economic conditions of the farmers and the region will be improved.
- He urged that, water retention in the soil will improve the fertility status of the soil.
- Unlike factories and industries, this project has no negative impact on environment, local people, flora and fauna.

9. **Sri G. Devdas, Hanumakonda** has expressed the following;

- He welcomed the project and informed that there are no negative impacts from the project.
- He suggested installing the sewage treatment facilities during construction phase in the labour camps and strict implementation of mitigation measures and EMP as stated in the EIA/EMP Report.
- He suggested focusing on periodical water sprinkling to be undertaken to avoid fugitive dust emissions due to movement of vehicles carrying construction materials.

**10. Sri D. Sambaiah, Chief Engineer (Retd.), Warangal** has expressed the following;

- He welcomed the project and stated that this project will help in improving the agricultural yield.
- He also stated that, this project will have substantial positive benefits on environment, flora and fauna, fisheries, etc.
- He requested the Collector to support the project for early implementation.

**11. Sri Ratnam, Ex-Sarpanch, Thupakulagudem(V)** has expressed the following;

- He stated that, many more people of Thupakuladem village shall present in this type of meetings.
- He stated that, the assurance given by the Government during land acquisition shall be fulfilled at the earliest.
- He also sought clarification from the project authorities on whether any other project is being planned in this region in the acquired land.

**The Collector and District Magistrate, Jayashankar Bhupalpally District:** has directed the Chief Engineer to clarify the issues raised during the meeting.

**Chief Engineer, Kanthanapally project:** clarified that;

- During monsoon season, barrage gates will be kept open and during lean season sluice gates will be kept open for movement of fishes and hence fish migration will not be obstructed. Environmental flows will be maintained to ensure downstream aquatic flora and fauna are protected.
- Fish culture / aquaculture are part of the project plan to ensure fisheries conservation and management.
- Plantation will be undertaken around the barrage to improve the environment around the site.
- The private land required for the dumping yard will be provided with protection measures to ensure no pollution.
- Except the present project no other project is proposed in the region and hence farmers need not worry on this aspect.
- All the environmental mitigation and management measures will be implemented to make the project environment friendly.

**Collector and District Magistrate, Jayashankar Bhupalpally District** thanked all the people for attending the Environmental Public Hearing and expressing their views and concluded the public hearing on positive note.

Environmental Engineer
T.S Pollution Control Board
Regional Office, Warangal

Collector & District Magistrate 22/09/18
Jayashankar Bhupalpally District

**జె.చొక్కారావు ఎత్తిపోతల పథకం (2,51,310 హెక్టార్లు) మరియు శ్రీ రామ సాగర్ స్టేజ్ 1 & 2 (3,04,000 హెక్టార్లు) స్థిరీకరణకు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గ్రామాలకు త్రాగు నీటి సౌకర్యాలు కల్పించటానికై ప్రతిపాదించబడిన పి.వి.నరసింహరావు కంతనపల్లి సుజల స్రవంతి ప్రాజెక్టు ఏర్పాటునకు సంబంధించి ఏటూరునాగారం గ్రామం లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లా తేది: 27-09-2018 సమయం 10:30 ని||లకు నిర్వహించబడిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమము యొక్క వివరాల నివేదిక.**

ఈ కార్యక్రమమునకు ఈ క్రింది పేర్కొనబడిన కార్యనిర్వహణ సభ్యులు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మరియు ప్రాజెక్టు ప్రతినిధులు పాల్గొనియున్నారు.

| క్రమ సంఖ్య | ప్యానెల్ సభ్యుల పేర్లు | |
|---|---|---|
| 1) | శ్రీ డా. వి. వెంకటేశ్వర్లు, ఐఏఎస్<br>కలెక్టర్ & జిల్లా మ్యాజిస్ట్రేట్,<br>జయశంకర్ భూపాలపల్లి జిల్లా. | అధ్యక్షులు |
| 2) | శ్రీ జి.హనుమంతరెడ్డి, పర్యావరణ ఇంజనీర్,<br>తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి,<br>ప్రాంతీయ కార్యాలయం, వరంగల్. | సభ్యులు |

ప్రాజెక్టు యొక్క ప్రతినిధులు:

| క్రమ సంఖ్య | పేరు & వృత్తి |
|---|---|
| 1) | శ్రీ బి.నాగేంద్ర రావు, చీఫ్ ఇంజనీరు, పి.వి.నరసింహరావు కంతనపల్లి సుజల స్రవంతి ప్రాజెక్టు, నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ, కె.సి. కాలనీ,చింతగట్టు, వరంగల్లు. |
| 2) | శ్రీ ఎ. వెంకటేశ్వర్లు, సూపరింటెండింగ్ ఇంజనీరు, శ్రీ రామ సాగర్ స్టేజ్ 1 & 2 నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ, కె.సి. కాలనీ,చింతగట్టు, వరంగల్లు. |
| 3) | శ్రీ వి.జగదీష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.వి.నరసింహరావు కంతనపల్లి సుజల స్రవంతి ప్రాజెక్టు, నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ, ఆకులవారి ఘన్పూర్ గ్రామం, ఏటూరునాగారం మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, తెలంగాణ ప్రభుత్వం. |

శ్రీయుత జి.హనుమంతరెడ్డి పర్యావరణ ఇంజనీర్, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, వరంగల్ వారు ప్రజాభిప్రాయసేకరణకై **ఏటూరునాగారం గ్రామం లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల,** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కు విచ్చేసిన జిల్లా ప్రజా ప్రతినిధులకు మరియు ప్రజా సమూహమునకు స్వాగతము తెలిపి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమము యొక్క ప్రాముఖ్యతను వివరించుచూ, భారత ప్రభుత్వం, పర్యావరణము మరియు అటవీ శాఖ & వాతావరణ మార్పు, న్యూఢిల్లీ వారి ఉత్తర్వులు ఎస్.ఒ.నెం.1533, తేది: 14-09-2006 ననుసరించి, అందులో పొందుపరిచిన పలు అంశాలను విపులీకరించారు, ఏమనగా, పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమము కొన్ని తరహా ప్రాజెక్ట్ లకు పర్యావరణ అనుమతుల కొరకు తప్పనిసరిగా నిర్వహించవలసినదిగా వివరించారు. EIA నోటిఫికేషన్ ప్రకారం, పి.వి.నరసింహరావు కంతనపల్లి సుజల స్రవంతి ప్రాజెక్టు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో నీటి పారుదల సౌకర్యాలను కలిపించుటకు

ఈ ప్రాజెక్టును ప్రతిపాదించటమైనది మరియు ఈ ప్రాజెక్ట్ నీటి పారుదల ప్రాజెక్ట్ విభాగం క్రిందకు వస్తున్నది అని వివరించారు. భారత ప్రభుత్వం, పర్యావరణము మరియు అటవీ శాఖ & వాతావరణ మార్పు, న్యూఢిల్లీ వారు పొందుపరచిన నిబంధనల ప్రకారం (TOR), పి.వి.నరసింహరావు కంతనపల్లి సుజల స్రవంతి ప్రాజెక్టు వారు పర్యావరణ పర్యవేక్షణ ప్రణాళిక నివేదికను సమర్పించి, పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ **కార్యక్రమమును నిర్వహించవలసిందిగా** తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయ అధికారిని కోరారు.

ఇందుకు గాను, తెలుగు దినపత్రిక అయిన "ఆంధ్రజ్యోతి" మరియు ఆంగ్ల దినపత్రిక అయిన "ది హిందూ" లలో తేది 27-08-2018 నాడు తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమాలలో ప్రకటన జారీ చేయడమైనది.

ఈ ప్రకటన ద్వారా ప్రతిపాదిత ప్రాజెక్ట్ పై ప్రజల నుండి వారికి గల సలహాలు, సూచనలు, అభిప్రాయాలు మరియు అభ్యంతరాలను తెలియజేయవలసినదిగా కోరడమైనది. ప్రజలు ఈ ప్రాజెక్ట్ వివరాలను తెలుసుకొనటకు గాను ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ పర్యవేక్షణ ప్రణాళిక నివేదికలను (తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమాలలో) పొందుపరిచిన చిరునామాలను ఈ ప్రకటనలో పొందుపరచడమైనది.

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమము విధిగా జరగవలసిన కార్యక్రమము గనుక ప్రజలు తగు సలహాలు, సూచనలను, అభిప్రాయాలను మరియు అభ్యంతరాలను సభా ముఖంగా తెలియజేసిన యెడల వాటినన్నింటిని ఒక నివేదిక మరియు వీడియో రూపంలో పారదర్శకంగా సంబంధిత అధికార యంత్రాంగమునకు తదుపరి చర్యల నిమిత్తము పంపించడం జరుగుతుందన్నారు. అలాగే ఇప్పుడు అయినను ప్రజలు ఏమైనా వినతి పత్రాలు సమర్పించదలచినచో స్వీకరించబడుతుందన్నారు. అనంతరము శ్రీయుత పర్యావరణ ఇంజనీరు, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, వరంగల్ వారు శ్రీయుత జిల్లా కలెక్టర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా వారిని నేటి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమమునకు అధ్యక్షత వహించి కార్యక్రమమును జరుపవలసిందిగా కోరారు.

అనంతరం శ్రీయుత జిల్లా కలెక్టర్, ప్రజాభిప్రాయసేకరణకై విచ్చేసిన జిల్లా ప్రజా ప్రతినిధులకు మరియు ప్రజా సమూహమునకు స్వాగతము తెలిపి పి.వి.నరసింహరావు కంతనపల్లి సుజల స్రవంతి ప్రాజెక్టు కు సంబంధించిన పర్యావరణ ప్రభావ అంచనా నివేదికను తయారుచేసిన ఎం /ఎస్. ఎన్విరాన్మెంటల్ హెల్త్ & సేఫ్టీ కన్సల్టెంట్ ప్రైవేట్ లిమిటెడ్ వారిని నివేదికను ప్రజలకు వివరించాలని కోరారు.

**శ్రీమతి నవ్య, ఎన్విరాన్మెంటల్ హెల్త్ అండ్ సేఫ్టీ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్** వారు పర్యావరణంపై అధ్యయనం చేసి వాటి యొక్క ప్రభావాలను ఈ క్రింది విధంగా వివరించారు.

- పి.వి.నరసింహరావు కంతనపల్లి సుజల స్రవంతి ప్రాజెక్టు ప్రస్తుతం ఉన్న జె.చొక్కారావు ఎత్తిపోతల పధకానికి 3 కి.మీ దిగువ భాగమున గల తుపాకులగూడెం గ్రామం దగ్గర గోదావరి నది పై 1,132 మీటర్ల పొడవున ఆనకట్ట నిర్మాణం జరుగును.
- జె.చొక్కారావు ఎత్తిపోతల పథకం (2,51,310 హె) మరియు శ్రీ రామ సాగర్ స్టేజ్ 1 & 2(3,04,000 హె) స్థిరీకరణకు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గ్రామాలకు త్రాగు నీటి సౌకర్యాలు కల్పించటానికై పి.వి.నరసింహరావు కంతనపల్లి సుజల స్రవంతి ప్రాజెక్టు ప్రతిపాదించబడింది అని తెలిపారు.
- మొత్తం 50 టియంసి ల నీరు ప్రాంత స్థిరీకరణకు మరియు ప్రాజెక్టు దారిలో గల గ్రామాలకు త్రాగు నీటి సౌకర్యాలు కల్పించాటానికై ప్రతిపాదించబడిందని తెలిపారు.

- ప్రతిపాదిత ప్రాజెక్టు 77 మీటర్ల పొడవు నదీ తీరం దగ్గర గల 658.96 హెక్టార్ల భూమిని కలపడం జరుగుతుంది మరియు గ్రామాల మునిగిపోవడం లేదు.
- గోదావరి నది మీద ప్రతిపాదిత ఆయకట్టు నిర్మాణ సమయంలో అటవీ ప్రాంతం ఎటువంటి మళ్లింపునకు గురి చేయబడదని తెలిపారు. ప్రతిపాదిత ప్రాజెక్ట్ అమలు కోసం 94.27 హెక్టార్లు ప్రైవేట్ భూమి అవసరం.
- ఈ ప్రాజెక్టు ప్రాంతంలో ఈ EIA అధ్యయనం చేసినాము అని అన్నారు.
- EIA నోటిఫికేషన్ 2016 అనుగుణంగా ఈ అధ్యయనం చేసాము మరియు మూడు కాలాలలో ఈ అధ్యయనం చేశాము {జులై 2017లో నుండి మార్చి 2018లో}.
- పది కిలోమీటర్ల వ్యాసార్ధంలో గాలి, నీరు, ధ్వని మరియు భూమి వాడకంపై ప్రభావ అంచనా మరియు పర్యావరణ పర్యవేక్షణ ప్రణాళికపై పైన పేర్కొన్న అంశాల ఆధారిత అధ్యయనాలు చేపట్టారు. NOX, SO2, SPM (PM10, PM2.5) లను AAQ స్టేషన్ లను ఏర్పరిచి పర్యవేక్షణ చేసాము ప్రాజెక్టు ప్రాంతంలో నీటిని పర్యవేక్షించారు అని అన్నారు.
- గాలి నీరు మరియు ధ్వని యొక్క బేస్లైన్ సమాచారం CPCB నిర్ణయించిన ప్రమాణాల లోనే ఉన్నాయి.
- ప్రాజెక్ట్ నిర్మాణ దశలో మరియు ఆపరేషన్ దశలో కలిగే భూమి నీరు ధ్వని జలం మరియు గాలి సమస్యలను అధ్యయనం చేయుటకు వివిధ నమూనాలను అనుసరించి పర్యావరణ ప్రభావ అంచనా అధ్యయనం చేపట్టాము.
- భూగర్భ జల నాణ్యత పరీక్షల ఫలితాలు ISO 10500:2012 త్రాగునీటి నీటి నాణ్యత ప్రమాణాలకు అణుగుణంగా మరియు ఉపరితల నీటి నాణ్యత పరీక్షల ఫలితాలు సిపిసిబి వాటర్ క్వాలిటీ క్లాస్-C ప్రమాణాలకు అణుగుణంగా ఉన్నాయి.
- ప్రాజెక్టు నిర్మాణ దశలో ఒకటి నుండి రెండు సంవత్సరాల వరకు భూమి త్రవ్వకాలు జరుగుతాయి దీనివల్ల దుమ్ము సమస్యలు తలెత్తకుండా నీటిని చల్లించమని ప్రతిపాదించారు. భూమి పై పొరను వేరుచేయటం, ఘన వ్యర్ధాల నిర్వహణ మరియు STP ఏర్పాటు చేయటం ప్రతిపాదించారు.
- డీజిల్ జనరేటర్లు మరియు వాహనాల ద్వారా ధ్వని కాలుష్యం జరగకుండా సైలెన్సర్లు అమర్చాలని సూచించారు.
- ఎన్విరాన్మెంటల్ మేనేజ్మెంట్ ప్లాన్, కాచ్మెంట్ ఏరియా ట్రీట్మెంట్ ప్లాన్, బయోడైవర్సిటీ మేనేజ్మెంట్ ప్లాన్, ఫిషరీస్ డెవలప్మెంట్ ప్లాన్, ఎన్విరాన్మెంటల్ మానిటరింగ్ ప్రోగ్రాం ఈ ప్రాజెక్టు నిర్మాణదశ నుండీ అమలు చేయబడుతాయి అని వివరించారు.

శ్రీయుత కలెక్టర్ & జిల్లా మ్యాజిస్ట్రేట్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గారు మాట్లాడుతూ ఈ ప్రతిపాదక ప్రాజెక్ట్ పై ప్రజల నుండి వారికి గల సలహాలు, సూచనలు, అభిప్రాయాలు, మరియు అభ్యంతరాలను తెలుపవలసినదిగా కోరారు.

**1.శ్రీ బి మల్లయ్య, రిటైర్డ్ సూపరింటెండెంట్ ఇంజనీర్, హనుమకొండ మాట్లాడుతూ ఈ క్రింద విధముగా పేర్కొన్నారు:**

- ఈయన ఈ ప్రాజెక్టును స్వాగతిస్తూ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో దుమ్ము ధూళి కణాలు లేకుండా తరచుగా నీటిని మట్టి పై చల్లాలని చెప్పడం జరిగింది. భూమి కోతకు గురికాకుండా నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.
- ప్రాజెక్టు నిర్మాణ ప్రదేశంలో వాహనాల వేగం పై నియంత్రణ విధించాలని మరియు ఓవర్ టేకింగ్ నిషేధించాలని తద్వారా గ్రామస్తులకు వాహనాల ద్వారా ఎలాంటి ఇబ్బందులు కలగవని పేర్కొన్నారు.

- క్వారీ ప్రాంతంలో చెట్ల పెంపకం చేపట్టాలని కాలువకు రెండు పక్కల మొక్కల పెంపకం జరపాలని కోరారు. ప్రాజెక్ట్ వద్ద పనిచేసే కార్మికులకు పారిశుధ్యం మరియు రక్షిత మంచినీటి సదుపాయం కల్పించాలని కోరారు. గ్రామస్తులు యొక్క ఆరోగ్య పరిస్థితులను ప్రతి ఆర్నెల్లకు ఒకసారి పరీక్షించాలని విన్నవించారు.
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టు యొక్క నిల్వ సామర్ధ్యం రోజురోజుకు పూడిక వల్ల తగ్గుతుంది కాబట్టి ప్రస్తుత ప్రాజెక్టు ద్వారా శ్రీరాంసాగర్ కింద నీరు అందని ఆయకట్టుకు నీటిని అందించవచ్చని మరియు రాష్ట్రానికి కేటాయించిన పూర్తిస్థాయి నీటి వాటాలను వాడుకోవచ్చని చెప్పారు.

**2.శ్రీ పొన్నాల రామయ్య, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్, వరంగల్** వారు మాట్లాడుతూ ఈ క్రింద విధముగా పేర్కొన్నారు:

- ప్రస్తుత ప్రాజెక్ట్ నిర్మాణంలో ఎలాంటి ముంపు గ్రామాలు లేవని మరియు అటవీ భూమి సేకరించబడి లేదని అందుకు తను ఈ ప్రాజెక్టుని స్వాగతిస్తున్నానని తెలిపారు.
- పర్యావరణ ప్రభావ అంచనా నివేదిక అనుగుణంగా పర్యావరణ పర్యవేక్షణ మరియు కాలుష్య నివారణ చర్యలు చేపట్టవలసిందిగా కోరుతూ ముగించారు.

**3.శ్రీ కె. ప్రకాశాచారి, రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వరంగల్** వారు మాట్లాడుతూ ఈ క్రింద విధముగా పేర్కొన్నారు:

- ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి ముంపు గ్రామాలు లేకపోవడం మరియు అటవీ భూమి లేకపోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అందుకే ప్రాజెక్టు నిర్మాణాన్ని స్వాగతిస్తున్నానని తెలిపారు.
- ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు బ్యారేజ్ కావడం వలన దీనికి పూడిక రావడానికి ఆస్కారం లేదు అని పేర్కొన్నారు.
- పూడిక వలన ఎస్ ఆర్ ఎస్ పి యొక్క నిల్వ సామర్ధ్యం తగ్గి పోతుంది కనుక ఈ ప్రాజెక్టు వలన ఎస్.ఆర్.ఎస్.పి యొక్క మిగతా ఆయకట్టుకు నీటిని అందించవచ్చని తెలిపారు.
- నీరు అనేది రోజు రోజుకి తగ్గిపోతున్న వనరు కావున మనం దానిని కాపాడుకోవడానికి ఇలాంటి ప్రాజెక్టులను నిర్మించాలి. మన తెలంగాణలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు మరియు నిలకడలేని వర్షపాతం దృష్ట్యా ఇలాంటి ప్రాజెక్టులు మన యొక్క త్రాగునీరు మరియు సాగునీరు అవసరాలకు చాలా అవసరం అంటూ ముగించారు.

**4.శ్రీ బి ఎల్లారెడ్డి, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్, హన్మకొండ** వారు మాట్లాడుతూ ఈ క్రింద విధముగా పేర్కొన్నారు:

- ఎలాంటి అటవీ భూమిని సేకరించకుండా ఈ ప్రాజెక్టు నిర్మాణం సాగుతున్నందున తనకెంతో సంతోషంగా ఉందని కావున ప్రాజెక్టును స్వాగతిస్తున్నానని తెలిపారు.
- పర్యావరణ ప్రభావ అంచనా నివేదిక అనుగుణంగా పర్యావరణ పర్యవేక్షణ మరియు కాలుష్య నివారణ చర్యలు చేపట్టవలసిందిగా కోరుతూ ముగించారు.

**5.శ్రీ బండారు ధవళేశ్వరావు, రిటైర్డ్ కార్యనిర్వాహక ఇంజనీర్, వరంగల్** వారు మాట్లాడుతూ ఈ క్రింద విధముగా పేర్కొన్నారు:

- తాను ఈ ప్రాజెక్టును స్వాగతిస్తున్నానని ఈ ప్రాజెక్టు వల్ల చేపల వలస,కార్బన్ డయాక్సైడ్ వృద్ధి,మట్టి కోత మరియు పూడిక అవకాశం ఉంది కాబట్టి అందుకు అనుగుణంగా నివారణ చర్యలు చేపట్టాలని సూచిస్తూ ముగించారు.

**6.శ్రీ జి. దామోదర్ రెడ్డి, రిటైర్డ్ సూపరింటెంట్ ఇంజనీర్,వరంగల్** వారు మాట్లాడుతూ ఈ క్రింద విధముగా పేర్కొన్నారు:

- ఈయన ప్రాజెక్టును స్వాగతించారు మరియు ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి ఎలాంటి నష్టం లేకపోగా అదనపు ప్రయోజనాలున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఈ ప్రాంతపు నీటి లభ్యత పెరుగుతుందని తెలుపుతూ ముగించారు.

**7.శ్రీ నాగరాజు, రైతు, తుపాకుల గూడెం** వారు మాట్లాడుతూ ఈ క్రింద విధముగా పేర్కొన్నారు:

- ఈ ప్రాజెక్టు వల్ల వేరే గ్రామాలు లబ్ధి పొందుతాయి కావచ్చు కానీ మా గ్రామానికి మాత్రం ఎటువంటి లబ్ధి లేదు.
- ఇంతకుముందు అధికారులు మాకు ఉద్యోగాలిస్తామని మరియు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని వాగ్దానం చేశారు కానీ ఇంతవరకు అది కార్య రూపం దాల్చలేదన్నారు.
- కొంతమందికి మాత్రమే పరిహారం ఇవ్వడం జరిగింది కొంతమందికి ఇంకా అందలేదని వారికి పరిహారం ఇప్పించాల్సిందిగా కోరుతూ ముగించారు.

**8. శ్రీ ఎస్. చంద్రమౌళి, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్** వారు మాట్లాడుతూ ఈ క్రింద విధముగా పేర్కొన్నారు:

- మనం గత కొన్నేళ్లుగా గోదావరి జిల్లాలను సముద్రంలోకి వృధాగా వదలడం జరిగింది కానీ ఈ ప్రాజెక్టు వల్ల మనకు కేటాయించిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించడం జరుగుతుంది తద్వారా ఈ ప్రాంతంలో జలకళ సంతరించుకుంటుందన్నారు.
- ప్రస్తుత ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంత పర్యావరణానికి ఇలాంటి ఇబ్బంది లేదు. ఈ ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంత రైతులు సామాజికంగా ఆర్థికంగా వృద్ధిలోకి వస్తారు. ఈ ప్రాజెక్టు వల్ల మట్టిలో తేమ శాతం పెరిగి భూమి సారవంతమవుతుంది తద్వారా వ్యవసాయ అభివృద్ధి జరుగుతుంది. పరిశ్రమల లాగా కాకుండా ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి, స్థానికులకు,సమస్త జీవ జాతికి ఎటువంటి హాని కలగడం జరగదంటూ ముగించారు.

**9.శ్రీ జి. దేవదాస్, హనుమకొండ** వారు మాట్లాడుతూ ఈ క్రింద విధముగా పేర్కొన్నారు:

- ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి ఎటువంటి ప్రభావాలు కలగవని అందువల్ల తాను ఈ ప్రాజెక్టుని స్వాగతిస్తున్నానని తెలిపారు.
- ప్రాజెక్టు నిర్మాణ స్థలం లో పనిచేసే కార్మికులకు మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని మరియు కాలుష్య నియంత్రణ చర్యలను పర్యావరణ ప్రభావ అంచనా నివేదిక లో చెప్పినట్టుగా తీసుకోవాలని సూచించడం జరిగింది.
- వాహనాల రాకపోకల వల్ల లే చే దుమ్ము ధూళి నియంత్రించడానికి తరచుగా దారిలో నీటిని చల్లుతూ ఉండాలని సూచిస్తూ ముగించారు.

**10.శ్రీ డి. సాంబయ్య, చీఫ్ ఇంజనీర్ రిటైర్డ్ వరంగల్** వారు మాట్లాడుతూ ఈ క్రింద విధముగా పేర్కొన్నారు:

- ఆయన ఈ ప్రాజెక్టును స్వాగతిస్తూ ఈ ప్రాజెక్టు వల్ల వ్యవసాయ ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టు వల్ల గణనీయమైన అభివృద్ధి తప్ప పర్యావరణానికి గాని పశుపక్షాదులకు గాని మరియు జలచరాలకు గాని ఎటువంటి హాని కలగదని చెప్పారు. ఈ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ గారికి విన్నవిస్తూ ముగించారు.

11.శ్రీ రత్నం, మాజీ సర్పంచ్. తుపాకుల గూడెం వారు మాట్లాడుతూ ఈ క్రింద విధముగా పేర్కొన్నారు:

- ప్రాజెక్టు నిర్మాణం గురించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరగడం చాలా ఆనందదాయకమైన విషయం కానీ నిజానికి ఈ సమావేశంలో తుపాకులగూడెం ప్రజలు ఎక్కువగా రాలేదు. మా గ్రామ ప్రజలు లేకుండా ఈ సమావేశం జరగడం ఏ విధంగానూ ఆమోదయోగ్యం కాదు. మా గ్రామ ప్రజలతో ఎన్నో చర్చల తర్వాత ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు.
- ఈ ప్రాజెక్టు నిర్మాణానికి గాను మేము 18 డిమాండ్లను విధించడం జరిగింది కానీ అందులో భూసేకరణ సంబంధించిన డిమాండ్ మాత్రమే పూర్తి చేయడం జరిగింది. మిగిలినవి ఎప్పుడు పూర్తి చేస్తారో తెలియాల్సి ఉందన్నారు.
- మా గ్రామంలో మొత్తం 176 ఎకరాల భూమి సేకరించడం జరిగింది కానీ బ్యారేజ్ నిర్మాణానికి 25 నుంచి 30 ఎకరాల స్థలం సరిపోతుంది మరి మిగతా స్థలం ఎందుకు సేకరించబడింది అందుకు తగిన సహేతుకమైన కారణాలు తెలియాల్సి ఉందన్నారు. ఇక్కడ విద్యుదుత్పత్తి సంబంధించి వేరే ఏదైనా ప్రాజెక్టు కడతారేమోనని అనుమానాలు కలుగుతున్నాయన్నారు. వీటన్నింటి గురించి సంబంధిత అధికారులు వివరణ ఇవ్వాలని కోరుతూ ముగించారు.

**శ్రీ జిల్లా కలెక్టర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గారు మాట్లాడుతూ వక్తలు లేవనెత్తిన అంశాలపై వివరణ ఇవ్వవలసిందిగా ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు గారిని కోరడం జరిగింది.**

శ్రీ బి.నాగేంద్ర రావు, చీఫ్ ఇంజనీరు పి.వి.నరసింహరావు కంతనపల్లి సుజల స్రవంతి ప్రాజెక్టు గారు వక్తలు లేవనెత్తిన అంశాలపై ఈ క్రింది విధంగా వివరణ ఇచ్చారు.

- వర్షాకాలంలో వరదల సమయంలో మాత్రమే బ్యారేజీ గేట్లు ఎత్తడం జరుగుతుందని మిగతా సమయాల్లో చేపల కదలికలకు అనువుగా స్లుయిస్ గేట్లు ఎత్తి ఉంచడం జరుగుతుంది మరియు కాలువలో దిగువన గల జలచరాలు జీవించేందుకు తగినంత నీరు ఎల్లప్పుడు ఉంచబడుతుంది. మత్స్య సంపదను వృద్ధి చేయడానికి మరియు పరిరక్షించడానికి చేపల పెంపకాన్ని కూడా ప్రాజెక్టో భాగంగా చేయబడింది. బ్యారేజీ పొడవునా పర్యావరణ అభివృద్ధి కోసం చెట్లను పెంచడం జరుగుతుందని తెలిపారు.
- ప్రాజెక్టులో భాగంగా సేకరించిన భూమిలో కొంత భాగాన్ని ప్రాజెక్టుకు కేటాయించి మిగతా భాగాన్ని అక్కడ కార్మికుల సదుపాయాల కోసం, ప్రాజెక్టు నిర్మాణం కార్యాలయం కోసం మరియు ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించిన సామాగ్రి లేదా వస్తువులను ఉంచడానికి ఉద్దేశించబడింది. అంతే తప్ప వేరే ఏ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కాదని తెలిపారు.
- ఇక్కడ కేవలం బ్యారేజి మాత్రమే నిర్మించబడుతుంది ఇతర ప్రాజెక్టులు ఏవీ కూడా ఇక్కడ చేపట్టడం లేదు. దీనిపై రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మరియు కాలుష్య నియంత్రణ కోసం ఉద్దేశించబడిన అన్ని చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందంటూ వివరించి ముగించారు.

అనంతరం కలెక్టర్ & జిల్లా మ్యాజిస్ట్రేట్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా వారు మాట్లాడుతూ ఈ ప్రజాభిప్రాయ సేకరణ కోసం సభకు హాజరైనవారందరికీ ధన్యవాదములు తెలుపుతూ సభను ముగించారు.

పర్యావరణ ఇంజనీరు,
తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం, వరంగల్

కలెక్టర్ & జిల్లా మ్యాజిస్ట్రేట్
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా.**